ఈనాడు
తూర్పుగోదావరి
శుక్రవారం 6 ఏప్రిల్ 2018 16 పేజీలు

## జేఎన్‌టీయూకేలో...

**భానుగుడిసెంటర్:** కాకినాడ జేఎన్‌టీయూలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెక్టార్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం హాజరై మాట్లాడారు. దళితుల అభ్యున్నతికి పాటుపడిన జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమన్నారు. వ్యవసాయశాఖామంత్రిగా ఉన్న రోజుల్లో హరిత విప్లవం, భూ సంస్కరణలు చేపట్టి రైతులకు దన్నుగా నిలిచారన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రవీంద్ర, అడ్మిషన్స్ డైరక్టర్ ప్రొఫెసర్ వి.రామలింగరాజు, విమెన్ ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎ.స్వర్ణకుమారి, బిక్స్ డైరెక్టర్ జి.ఏసురత్నం, ఈసీఈ విభాగాధిపతి కె.పద్మప్రియ తదితరులు పాల్గొన్నారు.